నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE

★Residential Plot 2250 Sq. yards for Sale in Prime Residential Area at Near SRR College, Jagityal Road, Karimnagar Town. Ph: 9703544199.
NT-319319

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ప్రజల కోసమే ‘గుడ్ మార్నింగ్ కోరుట్ల’

- సమస్యల పరిష్కారానికి ఇదో గొప్ప కార్యక్రమం
- ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్
- వేంపేటలో క్షేత్రస్థాయి పర్యటన

వేంపేటలో గ్రామస్తులతో కలిసి చాయ్ తాగుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

మెట్‌పల్లి రూరల్, జనవరి 12: నియోజకవర్గ ప్రజల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసనమే ‘గుడ్ మార్నింగ్ కోరుట్ల’ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పేర్కొన్నారు. గుడ్ మార్నింగ్ కోరుట్లలో భాగంగా శుక్రవారం మెట్‌పల్లి మండలం వేంపేటలో పర్యటించారు. ప్రధాన వీధుల గుండా తిరుగుతూ సమస్యలను తెలుసుకున్నారు. ఆర్అండ్‌బీ రహదారి వెంబడి నాటిన హరితహారం మొక్కలు తరచూ 11కేవీ లైన్‌కు తగిలి విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, తీగలను పక్కకు అమర్చాలని రైతులు కోరగా, సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవన నిర్మాణ పనులు ప్రారంభించలేదని తెలుపగా, గుత్తేదారుతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే మొదలు పెట్టాలని సూచించారు. గ్రామానికి సరిపడా యూరియా అందుబాటులో లేదని రైతులు తెలుపగా, మార్క్‌ఫెడ్ డీఎంతో మాట్లాడి సరఫరా చేయాలని పేర్కొన్నారు. గ్రామంలో పారిశుధ్య పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసి కార్మికులను అభినందించారు. పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించి మొక్కల పెంపకం బాగుందని కితాబునిచ్చారు. ఆయన వెంట ఎంపీడీఓ భీమేశ్‌రెడ్డి, ఎంపీటీసీ పుల్ల చంద్రశేఖర్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నల్ల తిరుపతిరెడ్డి, నాయకులు కొమ్ముల రాజేశ్వర్‌రెడ్డి, మారు నరేందర్, తిపిరెడ్డి రమేశ్‌రెడ్డి, కొమ్ముల రాజారెడ్డి తదితరులు ఉన్నారు.

- పండుగపూట జీతలివ్వరా..?

సంక్రాంతి పండుగ పూట ఇంకా జీతాలివ్వలేదని.. తమ జీతాలు ఇంకా ఎప్పుడు ఇస్తారని మున్సిపల్ పారిశుధ్య కార్మికులు కోరుట్ల మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. రెండు నెలలుగా బకాయి పడ్డ వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. మున్సిపల్ అధికారులు వేతనాలు చెల్లిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.
-కోరుట్ల, జనవరి 12

కొడిమ్యాల : జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యం

మెట్‌పల్లి : పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

ఘనంగా స్వామి వివేకానంద జయంతి

జ్యోతిప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్

- నివాళులర్పించిన జగిత్యాల, కోరుట్ల, చొప్పదండి ఎమ్మెల్యేలు, జడ్పీ చైర్‌పర్సన్

జగిత్యాల/మెట్‌పల్లి/కొడిమ్యాల, జనవరి 12: జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, అదనపు కలెక్టర్ బీఎస్ లత హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జడ్పీ కార్యాలయంలో స్వామి వివేకానంద చిత్రపటానికి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత పూలమాల వేసి నివాళులర్పించారు. మెట్‌పల్లి కొత్త బస్టాండ్ సమీపంలోని చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహాన్ని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహం వద్ద నివాళులర్పించారు. కొడిమ్యాల మండలకేంద్రం లో వివేకానంద జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి ఉన్నారు.

యువత వివేకానందుడి బాటలో నడవాలి

- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల, జనవరి 12: స్వామి వివేకానందుని బాటలో యువత నడువాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలో జరిగిన స్వామి వివేకానంద జయంతి వేడుకలకు జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతతో కలిసి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అనంతరం వివిధ విభాగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేసి, రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ టీమ్‌కి కోచ్‌గా ఎంపికైన శ్రీరామ్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి రాష్ట్ర సాధనే లక్ష్యంగా కలలు కని సాకారం చేసి, రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలిపారన్నారు. జగిత్యాలలో యువత కోసం రూ.కోటి నిధులతో లైబ్రరీ నిర్మాణం, స్వామి వివేకానంద మైదానంలో ఓపెన్ జిమ్‌లు, పెవిలియన్, టాయిలెట్స్, హైమాస్ట్ లైట్స్, ఎస్‌కేఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి, అనేక సదుపాయాలు కల్పించామన్నారు. రాబోయే స్వామి వివేకానంద జయంతి వరకు విగ్రహం ఏర్పాటు చేస్తామని చెప్పారు. జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ, స్వామి వివేకానంద విగ్రహ ఏర్పాటుకు యువత ఏకం కావాలని, తన వంతు సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ అనిల్ బాబు, స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్, డీవైఎస్‌వో రవి కుమార్, డీఈ రాజేశ్వర్, మెప్మా ఏవో శ్రీనివాస్, యువజన సంఘాల నాయకులు, కౌన్సిలర్లు, నాయకులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల : నివాళులర్పిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

నివాళులర్పించి.. సేవలు కొనియాడి..

- ఘనంగా జాతీయ యువజన దినోత్సవం

జిల్లాలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో వివేకానందుడి విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వివేకానందుడి సేవలను కొనియాడారు.

మల్యాల: స్వామి వివేకానంద విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

రాయికల్, జనవరి 12: పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, భూపతిపూర్ గ్రామంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొమ్ముల ఆదిరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి, జనవరి 12: పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద జరిగిన కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు రవికుమార్, పట్టణాధ్యక్షుడు దొంతుల రాజ్‌కుమార్, కోశాధికారి గంగారెడ్డి, కార్యదర్శి చంద్రశేఖర్, రాజేశ్వర్‌గౌడ్, రమేశ్, వేణుగోపాల్, మహర్షి, ఏలేటి ముత్తయ్యారెడ్డి, ఐ రాజ్‌కుమార్, ఆనంద్‌రెడ్డి, బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, బీసీ సంఘం ఆధ్వర్యంలో, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్ల వెంకట్, కరీంనగర్ విభాగ్ ప్రముఖ్ మురళి, జడ్పీటీసీ పూదరి అరుణ, నాయకుడు నిశాంత్ కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల, జనవరి 12: పట్టణంలోని పీవీ నర్సింహారావు పశు వైద్య కళాశాలలో జిల్లా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జరిగి వేడుకల్లో కార్యక్రమంలో జిల్లా యూత్ ఆఫీసర్ వెంకట రాంబాబు, వక్తలు కళాశాల అసోసియేట్ డీన్ మాధవరావు, బట్టు హరికృష్ణ, నెహ్రూ యువ కేంద్ర వలంటీర్ చింత అనిల్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు విన్యశ్రీ, రవికాంత్, అనిత, తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు రోడ్డులో గల వివేకానందుడి విగ్రహానికి యువజన సంఘాల ప్రతినిధులు, ఏబీవీపీ, వీహెచ్‌పీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పట్టణంలోని సీ ప్రభాకర్ భవన్‌లో గ్రంథాలయ కమిటీ ఆధ్వర్యంలో చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

మారుతీనగర్, జనవరి 12: మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ కళాశాలలో ఎన్‌సీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రావు వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

మేడిపల్లి, జనవరి 12: మేడిపల్లి, భీమారం మండల కేంద్రాలతోపాటు కొండాపూర్, పోరుమల్ల, కట్లకుంట, మన్నెగూడెం, వల్లంపల్లి, కల్వకోట, దమ్మన్నపేట, వెంకట్రావుపేట గ్రామాల్లో వివేకానందుడి జయంతిని నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, కార్యదర్శులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

కొడిమ్యాల, జనవరి 12: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన వేడుకల్లో సర్పంచ్ ఏలేటి మమత–నర్సింహారెడ్డి, ఎంపీటీసీ జమాల్‌పూరి రాజేశ్వరి, తహసీల్దార్ రవికాంత్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంజీవయ్య, పొతరవేని తిరుపతి, ఉత్సవ కమిటీ సభ్యులు మంచాల శ్రీనివాస్, ఏనుగు ఆదిరెడ్డి, తదితరులున్నారు.

కథలాపూర్, జనవరి 12: సిరికొండ గ్రామంలో నవతరం యూత్, బీజేపీ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో నాయకులు కాసోజి ప్రశాంత్, గాంధారి శ్రీనివాస్, బద్రి, సత్యం, నాంపల్లి శ్రీధర్, సిరిమల్లె రాజశేఖర్, మనోజ్, తెడ్డు మహేశ్, నవదీశ్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల రూరల్, జనవరి 12: కల్లెడ జడ్పీ హైస్కూల్‌లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పెరుక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాచరచన, క్విజ్, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అలాగే రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో స్వామి వివేకనంద జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వర్ రావు, ఎంపీటీసీ పరశురాం, ప్యాక్స్ చైర్మన్ సందీప్ రావు, ఉప సర్పంచ్ రాంచంద్రం, పెరుక సంఘం అధ్యక్షుడు రాజమౌళి, మండలాధ్యక్షుడు శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు సజన్, హెచ్ఎం విమల, కళాశాల ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట రమేశ్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

మల్యాల, జనవరి 12: మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా వద్ద గల వివేకానందుడి విగ్రహానికి అధికారులు, యువజన సంఘాల నాయకలు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, సహకార సంఘం అధ్యక్షుడు అయిల్నేని సాగర్‌రావు, యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్, జనవరి 12: వెల్లుల్ల, మెట్ల చిట్టాపూర్, బండలింగాపూర్ గ్రామాల్లో వివేకానంద జయంతి నిర్వహించారు. వెల్లుల్లలో ఎస్సెస్సీ 1996–97 బ్యాచ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా, విజేతలకు నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు. మెట్ల చిట్టాపూర్‌లో సర్పంచ్ బద్దం శేఖర్‌రెడ్డి, వెల్లుల్లలో పంచాయతీ కార్యదర్శి మెరుగు అశోక్ గౌడ్, యువకులు మంచాల శివకుమార్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మల్లాపూర్, జనవరి 12: సాతారం గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు బొడ్డు రాజేశ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఇక్కడ ఎంపీటీసీ గున్నాల శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్, జనవరి 12 : అయిలాపూర్, కల్లూరు, జోగిన్‌పెల్లి గ్రామాల్లో వివేకానందుడి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం, జనవరి 12 : వర్షకొండలో నాయకులు వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బాయ్ లింగారెడ్డి, పొన్నంటి వెంకట్, చిన్నరాజన్న, తుక్కారాం, రమేశ్, లక్ష్మణ్, యువజన సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల

మెట్‌పల్లి,జనవరి12: రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని శుక్రవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు సంబంధించి నిధుల మంజూరు కోసం విన్నవించారు. కోరుట్ల, మెట్‌పల్లి పట్టణాల అభివృద్ధికి మంజూరైన పనులకు టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయినందున రూ.30 కోట్ల నిధులను కొనసాగించాలని, కోరుట్ల డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ఫిజికల్ సైన్స్ కోర్సును ఏర్పాటు చేయాలని, భారీ వర్షాలకు దెబ్బతిన్న చెరువులు, రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. మన ఊరు–మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సంబంధించి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తన విజ్ఞప్తులకు సానుకూలంగా స్పందించారని, కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తానని చెప్పారని ఎమ్మెల్యే స్థానిక విలేకరులతో తెలిపారు.

కమనీయం.. గోదాదేవీ కల్యాణం


మెట్‌పల్లి శ్రీకోదండరామాలయంలో గోదారంగనాథుల కల్యాణంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దంపతులు

మారుతీనగర్/ఇబ్రహీంపట్నం/మెట్‌పల్లి రూరల్, జనవరి 12: ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గోదారంగనాథుల కల్యాణం పలుచోట్ల శుక్రవారం కనుల పండువగా జరిగింది. మెట్‌పల్లి పట్టణంలోని శ్రీ కోదండ రామాలయం, వేములకుర్తి, బండలింగాపూర్ వేణుగోపాల స్వామి ఆలయంలో కల్యాణాన్ని అర్చకుల వేద మంత్రోచ్చారణలతో జరిపించారు. కోదండ రామాలయంలో జరిగిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు–సరోజన దంపతులు హాజరై ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆయాచోట్ల భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమాల్లో ఆలయాల కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి ఖాదీపై దుష్ప్రచారం సరికాదు

మారుతీనగర్, జనవరి 12: మెట్‌పల్లి ఖాదీపై దుష్ప్రచారాలు చేయడం సరికాదని మెట్‌పల్లి ఖాదీ బోర్డు మెంబర్ సాంబయ్య పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సంస్థ పురోగాభివృద్ధికి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేసేప్పుడు నాటి ప్రభుత్వానికి తాము నిర్మాణ పన్ను మినహాయింపు విషయమై దరఖాస్తు చేసుకున్నామని అన్నారు. మున్సిపల్ కార్యాలయానికి తాము చెల్లించాల్సిన బకాయిలు, తమ ఆదీనంలో ఉన్న సమీకృత మార్కెట్ నిర్మాణ ఒప్పందంలో ఉన్న బకాయిల చెల్లింపు సర్దుబాటును చేసుకోగా మిగిలిన బకాయిని ఇచ్చేందుకు గడువు కోరామన్నారు. రెండురోజుల కింద మున్సిపల్ కార్యాలయానికి రూ.13 లక్షలు చెల్లించామన్నారు. కాగా కొన్ని దుకాణా సముదాయాల పర్మిషన్లు తీసుకోవాల్సి ఉండగా నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వానికి నిర్మాణ పన్ను విషయమై అర్జీ పెట్టుకొని త్వరలో సమస్యను పరిష్కరించుకుంటామన్నారు. పార్టీలకతీతంగా మెట్‌పల్లి ఖాదీ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. సమావేశంలో ఖాదీ బోర్డు మెంబర్లు నారాయణ, ఖాదీ మేనేజర్ గుర్రాల మాధవ్, వెంకటేశ్వర్ రాజు, అల్లె గోపి, బాల్‌రాజు, పరమేశ్వరరావు, వెంకటరాణి, లక్ష్మణ్ సిబ్బంది తదితరులున్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరిసిన కోరుట్ల బల్దియా

కోరుట్ల, జనవరి 12: కేంద్ర ప్రభుత్వ పట్టణాభివృద్ధి శాఖ గురువారం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్–2023 పోటీల్లో కోరుట్ల బల్దియా మరోసారి సత్తా చాటింది. దేశంలోని సౌత్ జోన్ స్థాయిలో 50 నుంచి లక్ష లోపు జనాభా కలిగిన 131 మున్సిపాలిటీలతో పోటీ పడి 5978 మార్కులు సాధించి జోన్‌స్థాయిలో 6వ ర్యాంకు, జాతీయ స్థాయిలో 300వ ర్యాంక్, రాష్ట్రస్థాయిలో 12వ ర్యాంకుతో ‘సౌత్ జోన్ క్లీనెస్ట్ సిటీ’గా మెరిసింది. వరుసగా మున్సిపల్‌కు అవార్డు దక్కడం వెనుక ప్రజల భాగస్వామ్యం ఎంతో ఉందని మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ హర్షం వ్యక్తం చేశారు. సహకరించిన మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య, ఉపాధ్యక్షుడు గడ్డమీది పవన్, కౌన్సిలర్లు, ఉద్యోగులు, పారిశుధ్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

కన్వెన్షన్ హాల్ సీజ్

కోరుట్ల, జనవరి 12: పట్టణ శివారు మెట్‌పల్లి రోడ్డులో ఉన్న ముక్కాస్ కన్వెన్షన్ హాల్‌ను మున్సిపల్ అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. ముక్కాస్ హాల్ భవన నిర్మాణానికి సంబంధించిన విడుతల వారి ఫీజును సకాలంలో చెల్లించకపోవడంతో హాల్‌ను సీజ్ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ తెలిపారు. కన్వెన్షన్ హాల్ యజమానికి మూడో విడుత బిల్డింగ్ పర్మిషన్ ఫీజులు ఫెనాల్టీతో సహ చెల్లించాలని పలుమార్లు నోటీసులు ఇచ్చామని, సకాలంలో బకాయి పన్ను చెల్లించకపోవడంతో సీజ్ చేశామని కమిషనర్ వివరించారు. ఇక్కడ మున్సిపల్ ప ట్టణ ప్రణాళిక అధికారి ప్రవీణ్, ఆర్వో తిరుపతి, రమ్య, శ్రీధర్ తదితరులున్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

మేడిపల్లి, జనవరి 12: దమ్మన్నపేట జడ్పీ హైస్కూల్‌లో పని చేస్తున్న ఉపాధ్యాయుడు చంద్రమౌళి బదిలీపై వెళ్తుండడంతో శుక్రవారం ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ది రాజు, గట్ల శేఖర్, నేరెళ్ల శివరామకృష్ణశాస్త్రి, మురళీకృష్ణ, శంకర్, సత్యనారాయణ, భాస్కర్, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా ప్రధాన కార్యదర్శిగా శేఖర్

సారంగాపూర్, జనవరి 12: జిల్లా మానవహక్కుల కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చేకూట శేఖర్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు ఎనగందుల వెంకటేశ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మానవ హక్కుల రాష్ట్ర అధ్యక్షుడు మొగుళ్ల చంద్రశేఖర్ ఆదేశాల మేరకు శేఖర్‌ను ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు పేర్కొన్నారు.

సీఐల బదిలీ

జగిత్యాల కలెక్టరేట్, జనవరి 12: జిల్లాలో పలువురు సీఐలను బదిలీ చేస్తూ మల్టీ జోన్ ఐజీ ఉత్వర్వులు జారీ చేశారు. జగిత్యాల ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న కదిరి నాగేశ్వర్‌రావును మల్యాల సీఐగా, జగిత్యాల సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లును జగిత్యాల ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్‌గా, జగిత్యాల టౌన్ సీఐ నటేశ్‌ను ఐజీ కార్యాలయానికి, కాగజ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ బుద్ధా స్వామిని జగిత్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్‌గా, మల్యాల సీఐ కోటేశ్వర్‌ను సీఎస్‌బీ కరీంనగర్–2కు, మంథని సీఐ జీ సతీశ్‌ను ధర్మపురి సీఐగా, ధర్మపురి సీఐ రమణమూర్తిని ఐజీ కా ర్యాలయానికి బదిలీ చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

కుక్కల బెడదను నివారించాలి

మల్యాల, జగిత్యాల 12: గ్రామాల్లో వీధికుక్కల బెడదను నివారించేందుకు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని ఎంపీటీసీలు మండల పరిషత్ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మిట్టపల్లి విమల అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. పోతారం ఎంపీటీసీ కొల్లూరి గంగాధర్ గ్రామాల్లో కోతుల, వీధికుక్కల బెడద ఎక్కువగా ఉందన్నారు. అధికార యంత్రాంగం మున్సిపాలిటీ తరహాలో చర్యలు చేపట్టాలని కోరారు. ఎంపీడీవో వెంకటేశం మాట్లాడుతూ, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ పో తాని రవి, సహకార సంఘ అధ్యక్షుడు రాంలింగారెడ్డి, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

నేడు పవర్ కట్

మల్యాల, జనవరి 12: మల్యాల, తక్కళ్లపల్లి, మద్దుట్ల విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్‌లైన్ల మరమ్మతుల దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈఈ శ్రీనివాస్ తెలిపారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

ఘనంగా కుడారై ఉత్సవం

కోరుట్ల, జనవరి 12: పట్టణంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం కుడారై ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అర్చకుడు భీర్నంది నర్సింహచార్యులు వైదిక నిర్వహణలో పూజలు చేశారు. ఆలయ ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నర్సయ్య, సహాయ పూజారి శ్రీనివాసాచార్యులు, అండ శ్ గోష్టి బృంద సభ్యులు ఉన్నారు.

यूनियन बैंक యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)
జగిత్యాల-2 (02581) శాఖ
తహశీల్ చౌరస్తా, జగిత్యాల-505327

SARFAESI చట్టం, 2002 క్రింద ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకొనుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/ భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి “ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా” మరియు “అక్కడ ఏమున్నదో అదే” ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు/ లకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా దిగువ తెలియజేయబడినవి:
రుణగ్రహీత, కో-అప్లికెంట్ మరియు హామీదారు పేరు మరియు చిరునామా: 1. శ్రీ తిరునగరి శ్రవణ్ కుమార్, తండ్రి శ్రీ తిరునగరి నర్సయ్య, ఇం.నం. 4-4-287, గాంధీనగర్, జగిత్యాల. 2. శ్రీమతి తిరునగరి జ్యోతిర్మయి, భర్త శ్రీ తిరునగరి శ్రవణ్ కుమార్, ఇం.నం. 4-4-287, గాంధీనగర్, జగిత్యాల. 3. శ్రీ తిరునగరి రామకృష్ణ, తండ్రి శ్రీ తిరునగరి నర్సయ్య, ఇం.నం. 4-4-287, గాంధీనగర్, జగిత్యాల.
స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించి రాబట్టుకొను సెక్యూర్డ్ రుణం: 11-01-2024 నాటికి రూ. 7,81,590.24/- + దానిపై వడ్డీ మరియు వ్యయాలు.
విక్రయించబడే స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ
శ్రీ తిరునగరి శ్రవణ్ కుమార్‌కు చెందిన 99.66 చ.గజాలు/83.33 చ.మీటర్ల విస్తీర్ణంతో రిజిస్ట్రేషన్ మరియు జిల్లా జగిత్యాల అధికార పరిధిలో జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలో జగిత్యాల, గాంధీనగర్, ఇం.నం. 4-4-287 వద్దగల ఆస్తి (సేల్ డీడ్ నం. 1097/2015, తేది: 12-02-2015లో నిర్దిష్టపరచిన ప్రకారం ఆస్తి వివరణ) మరియు సరిహద్దులు: తూర్పు: 24 అడుగుల వెడల్పు రోడ్, పడమర: తిరునగరి రామకృష్ణ స్థలం, ఉత్తరం: పట్కార్ కిషన్ ఇల్లు (ఇం.నం. 4-4-287/1), దక్షిణం: సత్పది నర్సయ్య ఇల్లు (ఇం.నం. 4-4-286)
రిజర్వు ధర: రూ. 26,00,000/- బయానా: రూ. 2,60,000/-
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు: లేవు
ఇ-వేలం తేది & సమయం: 14-02-2024న మ. 12.00 గం. నుండి సా. 5.00 గం.వరకు (10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో) ఇ-వేలం వెబ్‌సైట్ www.mstcecommerce.com
బయానా దాఖలు కొరకు చివరి తేది: ఇ-వేలం ప్రారంభం రోజున లేదా ఆలోగా
అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా www.unionbankofindia.co.in లేదా సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్: www.mstcecommerce.comలో ఏర్పాటు చేయబడిన లింక్ చూడగలరు. తదుపరిగా కాగోరు బిడ్డర్లు పైన తెలిపిన చిరునామాలో అధీకృత అధికారి నుండి నియమ నిబంధనల కాపీని కూడా పొందవచ్చును.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.
తేది: 11-01-2024, ప్రదేశం: జగిత్యాల — అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ
మెట్‌పల్లి శాఖ
ఖాదీ కాంప్లెక్స్, ఆదర్శనగర్, మెట్‌పల్లి

SARFAESI చట్టం, 2002 క్రింద ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.
దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకొనుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి “ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా”, “ఏది ఉంటే అది” మరియు “అక్కడ ఏమున్నదో అదే” ప్రాతిపదికన దిగువ తెలిపిన తేదీన విక్రయించబడుతుందని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది. రిజర్వు ధర, బయానా వివరాలు కూడా దిగువ తెలియజేయబడినవి:

1	రుణగ్రహీత, సహ-దరఖాస్తుదారు మరియు హామీదారు పేరు & చిరునామా: శ్రీమతి భాగ్యలక్ష్మీ అక్కినపల్లి భర్త ఆంజనేయులు, ఇం.నం. 2-2-77/A/B, దుబ్బవాడ మెట్‌పల్లి మండలం, జిల్లా జగిత్యాల-505325. 2) (కో-ఆబ్లిగెంట్) శ్రీ ఆంజనేయులు అక్కినపల్లి తండ్రి రాజనర్సింహులు, ఇం.నం. 2-2-77/A/B, చైతన్య నగర్, మెట్‌పల్లి- 505325. 3) (కో-ఆబ్లిగెంట్) శ్రీ దినేష్ అక్కినపల్లి తండ్రి ఆంజనేయులు, ఇం.నం. 2-2-77/A/B, దుబ్బవాడ, మెట్‌పల్లి, జిల్లా జగిత్యాల - 505325. స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించి రాబట్టుకోవాల్సిన సెక్యూర్డ్ రుణం: 11.01.2024 నాటికి రూ. 10,21,175.05 ప్లస్ దానిపై వడ్డీ మరియు ఖర్చులు. విక్రయించబడనున్న స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: 151.6 చ.గజాల విస్తీర్ణపు స్థలంలోని నివాసిత ఇల్లు, గ్రౌండ్ & మొదటి అంతస్తు నివాస భవనం ఇం.నం. 2-2-77/A/B, దుబ్బవాడ మెట్‌పల్లి, జగిత్యాల జిల్లా - 505 325 యావత్తు మరియు సరిహద్దులు: ఉత్తరం: జగిటి భూమయ్య ఇల్లు ఇం.నం. 2-2-77/a, దక్షిణం: జగిటి గంగారాం ఖాళీ స్థలం, తూర్పు: కుర్మ సంఘం యొక్క కొత్త ఇల్లు, పశ్చిమం: 18 వెడల్పు రోడ్.
	రిజర్వు ధర: రూ. 32,50,000/- బయనా : రూ. 3,25,000/-
	సెక్యూర్డ్ క్రెడిటార్‌కి తెలిసిన తాకట్టు రుణభారములు : లేవు (యజమాని వద్ద భౌతిక స్వాధీనంలో ఉన్నది)
2	రుణగ్రహీత, సహ-దరఖాస్తుదారు మరియు హామీదారు పేరు & చిరునామా: దరఖాస్తుదారు-శ్రీ కుమారస్వామి పర్వతాల తండ్రి వెంకట్ స్వామి, ఇం.నం. 3-1/4, వెల్లుల (గ్రా), మెట్‌పల్లి, జిల్లా జగిత్యాల, కో-ఆబ్లిగెంట్: శ్రీ రాజ మల్లయ్య వేముల తండ్రి బొర్రయ్య, ఇం.నం. 11-120, వెల్లుల (గ్రా), మెట్‌పల్లి, జిల్లా జగిత్యాల. స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించి రాబట్టుకోవాల్సిన సెక్యూర్డ్ రుణం: 11.01.2024 నాటికి రూ. 16,83,919.36 ప్లస్ దానిపై వడ్డీ మరియు ఖర్చులు. విక్రయించబడనున్న స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: గ్రామ పంచాయతీ వెల్లుల, వెల్లుల గ్రామం, మెట్‌పల్లి (మం) వద్ద గల నివాసిత భవనం ఇం.నం. 3-1/4 యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: బండలింగాపూర్ నుండి వెల్లుల రోడ్, దక్షిణం: శెర్ల దశరథం ఖాళీ స్థలం, తూర్పు: రోడ్, పశ్చిమం: రోడ్
	రిజర్వు ధర: రూ. 22,50,000/- బయానా రూ:. 2,25,000/-
	సెక్యూర్డ్ క్రెడిటార్‌కి తెలిసిన తాకట్టు రుణభారములు : లేవు UBI మెట్‌పల్లి మినహా

ఇ-వేలం తేది & సమయం: 14.02.2024న మ. 12.00 గం. నుండి సా. 5.00 గం.వరకు (10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో) ఇ-వేలం వెబ్‌సైట్ www.mstcecommerce.com
బయానా మొత్తం దాఖలుకు చివరి తేది:ఇ-వేలం ప్రారంభం అయ్యేవరకు
అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ అనగా www.unionbankofindia.co.in లేదా సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ www.mstcecommerce.comలో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి. కాగోరు బిడ్డర్లు సవివరమైన నియమ నిబంధనల కాపీని పైన తెలిపిన చిరునామాలో అధీకృత అధికారి నుండి తీసుకోవచ్చును.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1) క్రింద చట్టబద్ధ 15 రోజుల అమ్మకం ప్రకటన
పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద నోటీసుగా కూడా దీనిని పరిగణించవలెను.
తేది: 11-01-2024, ప్రదేశం: మెట్‌పల్లి — అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా